**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



**జ్ఞాపకార్థ ప్రార్థన కూడిక**

**యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది .కీర్తనలు116:15**

సోమవారము ప్రభువు నందు నిద్రించినారు.తేదీ14-06-2024 శుక్రవారం మధ్యాహ్నం 1:00గంటలకు జ్ఞాపకార్థ ఆదరణ ప్రార్థన కూడిక ఏర్పాటు చేయడమైనదని తెలియపరచుచున్నాము.

ఇట్లు
కుటుంబ సభ్యులు:
రేచల్ వేరోనిక.
శ్యామ్ సన్.
అంతోని సుందర్ రాజ్.
అంతోని ప్రియా రాజ్.
జీనస్ ఫాతిమా.
పబ్బతి ఆనంద్.
బెన్నీ వెబ్ స్టార్.
జలజారాణి.
అంతోని స్వప్న.
అంతోని టీనా.

(కుమారుడు)

ఆకాష్

కార్యస్థలం: సిఎస్ఐ చర్చ్

కాంపౌండ్ పండే స్కూల్ కామారెడ్డి

ఫోన్: 8008822034



DOB:05-11-1979
DOD:10-06-2024



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల     శుక్రవారం 14 జూన్ 2024     పేజీలు : 4 వేల : రూ.2


## బంగారు తల్లులకు బాత్ రూమ్‌లు కట్టరా?


- 35 వేలకు పైగా మూత్రశాలలు లేని పాఠశాలలు
- 30 లక్షల మంది విద్యార్థినులలో ప్రతి ముగ్గురిలో ఒక్కరికి మాత్రమే మూత్రశాలల సౌకర్యం
- 77 సంవత్సరాల పాలనలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న భావి పౌరులు
- విద్యాసంస్థలలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న సుప్రీంకోర్టు
- కాళ్లు కదపని ప్రభుత్వం



డెస్క్ మన వార్త : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో మౌలిక వసతులు చేపట్టడానికి ఇచ్చిన ఉత్తర్వులు GO Ms No -5 జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఈ కమిటీలు పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించటం కోసం పది అంశాలుగా శ్రీకారం చుట్టాయని చెబుతున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎంతో ప్రశంసనీయమైనదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇంత వరకు బాగానే వుంది కానీ రాష్ట్రంలో నిన్నటి నుండి బడి గడప తొక్కుతున్న బంగారు తల్లులకు బాత్‌రూమ్ సౌకర్యాలు కల్పించడానికి ముఖ్యమంత్రికి మనసేందుకు రావడం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలు –25,331, మాధ్యమిక పాఠశాలలు 6883, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు 123, మాధ్యమిక, హైస్కూల్ 202, మాధ్యమిక, సెకండరీ స్కూల్స్ 9937, ప్రాథమిక మాధ్యమిక, మాధ్యమిక సెకండరీ స్కూల్స్ 817... మొత్తం 43,293 వేల వరకు ఉన్న పాఠశాలల్లో 35 వేలకు పైగా పాఠశాలలకు మూత్రశాలలు లేవు. మూత్రశాలలు ఉన్నా వాటిని ఉపయోగించడానికి ఏమాత్రం పనికిరాకుండా తయారైనవి. నీటి సౌకర్యం లేని కారణంగా అనేక విద్యాసంస్థల్లో మూత్రశాలకు తాళాలు పడివున్నాయి. మూత్రశాలలు, నీటి సౌకర్యం కలిగివున్న విద్యా సంస్థలకు స్కావెంజర్ పోస్ట్ లేని కారణంగా తీవ్రమైన దుర్వాసనలు వస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్‌లో సుమారు 30 లక్షల మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ప్రతి ముగ్గురిలో ఒక్కరికి మాత్రమే మూత్రశాలల సౌకర్యం ఉన్నదని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి.

## బహిరంగ విచారణకు సిద్ధమవుతోన్న

# కాళేశ్వరం కమిషన్



- జస్టిస్ పీసీ ఘోష్‌ను కలిసిన ఇంజినీర్లు
- సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను ఇవ్వండి : కమిషన్

హైదరాబాద్ **మన వార్త** : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగుబాటు, పియర్స్, గేట్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు సహా పలు సమస్యలపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు కలిశారు. ఈ మేరకు రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజినీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ఫైల్ చేయాలని నిపుణుల కమిటీలకు ఆయన సూచించారు. జూన్ 14న మరి కొంతమంది అధికారులు, ఇతర వ్యక్తులు విచారణకు హాజరు కావాలని కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ఆదేశించారు. త్వరలోనే ఆయన మరోసారి సడన్ ఫీల్డ్ విజిట్ చేయనున్నట్లు తెలుస్తోంది. కమిషన్ బహిరంగ విచారణకు సిద్ధమవుతోంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరినీ బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేయనున్నారు. విజిలెన్స్ రిపోర్టు ఇవ్వాలంటూ కమిషన్ ప్రభుత్వాన్ని గతంలో ఆదేశించినప్పటికీ ఇంతవరకూ రిపోర్టు కమిషన్‌కు అందలేదు. దీంతో విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వం, విజిలెన్స్ శాఖకి లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది.

## భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తాం



- **మనకు కావాల్సిన బొగ్గును మనమే ఉత్పత్తి చేసుకుంటాం**
- **అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తాం**

న్యూఢిల్లీ **మన వార్త** : బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నేడు అధికారికంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్ట్రీ, రైల్వే మినిస్ట్రీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు. ప్రధాని మోదీ దేశ ఆకాంక్షలు కోసం ముందుకు వెళుతున్న ఆయనతో పాటు అందరూ నడవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నామినేటెడ్ పదవులపై ఆశలు



- **ఊహాగానాలతో నాయకులు, కార్యకర్తల్లో పెరిగిన జోష్**
- **పదవుల కోసం ముమ్మర ప్రయత్నాలు**
- **మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ, దేవాలయాల ఛైర్మన్ల పోస్టులపై హస్తం నేతల కన్ను**

హైదరాబాద్ **మన వార్త** : పదేళ్ల తర్వాత రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల ఆశలు పెరిగిపోయాయి. లోక్ సభ ఎన్నికలు ముగియడంతో త్వరలోనే భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తారన్న ఊహాగానాలతో నాయకులు, కార్యకర్తలో జోష్ పెరిగింది. జిల్లాలో అసెంబ్లీ, ఎమ్మెల్సీ బై పోల్, ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నేతలు స్థానిక సంస్థల్లో పోటీ చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ, దేవాలయాల ఛైర్మన్లు పోస్టులపై హస్తం పార్టీ నేతలు కన్నేశారు. ఇప్పటికే లోక్ సభ ఎన్నికల ముందు రాష్ట్రస్థాయిలో పలువురు సీనియర్ నేతలకు పదవులు వరించాయి. సీనియర్ నేత చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా, గురునాథ్ రెడ్డి, ఒబెదుల్లా కొత్వాల్, శివసేనారెడ్డి, జగదీశ్వర్ రావులకు కార్పొరేషన్‌లకు ఛైర్మన్లుగా అవకాశం లభించింది. దీంతో ఈ దఫా తమకు అవకాశం దక్కుతుందని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలోని నామినేటెడ్ పదవుల కోసం నేతల్లో విపరీతమైన డిమాండ్ నెలకొంది. పార్టీ ప్రభుత్వంలోకి తీసుకువచ్చేందుకు ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన నాయకులు ఈ నామినేటెడ్ పోస్టులపై గురిపెట్టారు. కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా.. మిగిలిన వారు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఏదో ఒక రూపంలో ఇప్పుడు కచ్చితంగా అవకాశం పొందాల్సిందేనని భావిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 19వ్యవసాయ మార్కెట్‌లు ఉండగా షాద్ నగర్, ఆమన్ గల్లు, కొడంగల్ పట్టణాలు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోకి వెళ్లాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16మార్కెట్‌లు పనిచేస్తున్నాయి. మహబూబ్‌నగర్, బాదేపల్లి, నాగర్ కర్నూల్, గద్వాల, మధనాపురం, మక్తల్, అలంపూర్, వనపర్తి, కల్వకుర్తి, అచ్చంపేట, నారాయణపేట, దేవరకద్ర, కొల్లాపూర్, కోస్గి, ఆత్మకూర్, మార్కెట్ కమిటీలు కొనసాగుతున్నాయి. మార్కెట్ కమిటీ నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో గత ప్రభుత్వం మొదటిసారి రిజర్వేషన్ల వ్యవస్థను తీసుకువచ్చింది. అందుకు అనుగుణంగా నాయకులు పైరవీలు మొదలు పెట్టారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యుల పోస్టుల కోసం హస్తం పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్



- భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేదు...

న్యూఢిల్లీ : కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని హోంశాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండానే ఛార్జ్ తీసుకున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ సమక్షంలో హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం పనిచేసేందుకు అహర్నిశలు కృషిచేస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా.. బండి సంజయ్ కుమార్.. 2019లో తొలిసారిగా కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచారు. తరువాత భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు చర్యలు తీసుకున్నారు. 2020 మార్చి 11 నుంచి 2023 జులై 3వ వరకు రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి ఎంపీగా గెలిచారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కించుకున్నారు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ దహన సంస్కారాలకు సాయంఅందజేత



**వేములవాడ జూన్ 13( మన వార్త ప్రతినిధి )**
సిరిసిల్ల, టెక్స్ టైల్ పార్కు, ఇందిరమ్మ కాలనీ, నిరుపేద కుటుంబానికి చెందిన బాణం లక్ష్మి గతరాత్రి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచింది. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని పరిస్థితి. నిరుపేద కుటుంబానికి ఏదైనా మానవతా దృక్పథంతో సాయం చేయండి అని ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో కొరగానే దాతలు స్పందించి దాదాపు 15వేల రూపాయలు విరాళాల రూపంలో అందించడంతో, ఉదయం లక్ష్మి దహన సంస్కారాల గురించి తక్షణ సాయంగా 5 వేల రూపాయలు ట్రస్టు సభ్యులు నక్క(కళా) అశోక్ సిరిసిల్ల టెక్స్ టైల్ పార్కుకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం తోనే దహన సంస్కారాలు మొదలయ్యాయని, మళ్ళీ ఈరోజు సాయంత్రం మరొక 10వేల రూపాయలు లక్ష్మి భర్త బలరాం గారికి చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలిపారు.ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ దహన సంస్కారాల కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం అని ట్రస్టు మరి ఇతర గ్రూపుల్లో పోస్ట్ చేయగా దాతలు స్పందించి మానవతా దృక్పథంతో విరాళాలు అందించారు విరాళాలు అందించిన దాతలు అందరికీ పేరుపేరునా ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని, ఇంకా ఎవరైనా దాతలు విరాళాలు అందిస్తే వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని, విరాళాలు అందించే దాతలు ట్రస్టు ఫోన్ పే/గూగుల్ పే నం. 89855 88060కు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ తో పాటు పొలాస రాజేందర్ గొండ ప్రసాద్ పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ మంజూరుపై స్పందించిన ఎమ్మెల్యే



**వేములవాడ, జూన్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో కలిసి రుద్రవరం ఆర్ ఆర్ కాలనీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు రుద్రవరం కు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో సర్వే నెంబర్ 382,383 భూమి కేటాయించుటకు మరియు సబ్ స్టేషన్ మంజూరు చేయుటకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది.స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మంత్రివర్యులకు మరియు ఈ ఈ కి తో మాట్లడడం జరిగినది సబ్ స్టేషన్ మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపడుతామని తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాల పంపిణీ



**చందుర్తి మండల్, జూన్ 13 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ మరియు పుస్తకాల పంపిణీ అమ్మ ఆదర్శ చైర్మన్ పీసరి మంజుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రభుత్వం అందించిన యూనిఫామ్ పుస్తకాలను మా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందన్నారు విద్యార్థులు మంచి చక్కని చదువు చదివి ఉన్నత పదవులు పొందాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుపతిరావు శ్రీనివాస్ మరియు అంగన్వాడి ఉపాధ్యాయురాలు జ్యోతి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ సాయిబాబా టెంపుల్‌లో పులిహోర అన్నదానం



**గంభీరావుపేట ,జూన్ 13 ( మన వార్త ప్రతినిధి)**
గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామం లోని శ్రీ సాయిబాబా టెంపుల్ లో గజసింగవరం వాస్తవ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరి గాంధీ రావు గురువారం హారతి , ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు రాజమౌళి శర్మ మురళీ శర్మ ముత్తయ్య శర్మ లు నిర్వహించారు ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి తీర్థప్రసాదాలు వితరణ చేశారు అనంతరం రాష్ట్ర నాయకులు కోండూరి గాంధీ రావు చేతులు మీదుగా పులిహోర అన్నదానం చేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లే బాలకృష్ణ, మాజీ సర్పంచ్ నర్ర రాజిరెడ్డి నాయకులు పద్మా రెడ్డి , నర్రా చిన్న అంజిరెడ్డి, మెరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి..



**వేములవాడ, జూన్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
మెగా జాబ్ మేళాకు విశేష స్పందన,సుమారు 8000 మంది హాజరు యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికీ తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు.అనంతరం విప్ మాట్లాడ్డుతు డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మత్తు పనుల పరిశీలన



**చందుర్తి మండల జూన్ 13, (మన వార్త ప్రతినిధి ముఖేష్)**
అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. కోనరావుపేట మండలం కొలనూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య ఎంత? బడి బాటలో కొత్తగా ఎన్ని ప్రవేశాలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోనరావుపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నల్లాలు, ఇతర పనులను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అక్కడి నుంచి ధర్మారం రాంనగర్ లోని స్కూల్కో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఆరామిషన్ భగీరథ ఇంటి%శీ%టి సర్వే కొనసాగుతుండగా, ధర్మారంలో సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి? ఇప్పటిదాకా ఎన్నిపూర్తి అయ్యాయో తెలుసుకున్నారు. ఆ వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో పరిశీలించారు.మిషన్ భగీరథ నీటి సరఫరాపై కలెక్టర్ స్థానిక మహిళలతో మాట్లాడి, రోజు ఎన్ని గంటలు నీళ్ళు వస్తున్నాయో వివరాలు సేకరించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి....




**-భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు: కంచర్ల రవి గౌడ్**
**చందుర్తి మండల్, జూన్ 13 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి అని డిమాండ్ చేయడం జరిగింది.విద్య సంవత్సరము ప్రారంభం అయినా కూడా ఇప్పటి వరకు విద్య వ్యవస్థను పట్టించు కున్న పాపాన పోలేదు అని ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకువస్తాం పెద బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేస్తాం అని ఏ విధంగా అయితే చెప్పారో వాటిని వెంటనే అమలు అయ్యేలా చూడాలి అని ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి నీ నియమించక పోవడం చాలా దురదృష్టం అని అన్నారు . ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యల మీద దృష్టి పెట్టీ వారి సమస్యలు పరిష్కరించాలని అంతే కాకుండా అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాల ల మీద మరియు అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యావ్యవస్థ ల మీద చర్యలు తీసుకోవాలని. ఈ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలో పాఠ్య పుస్తకాలు అమ్మవద్దు అని చెప్పిన కూడా కొన్ని పాఠశాల లో అమ్ముతున్నారు అని అట్టి పాఠశాల ల మీద అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అవసరం ఐతే అలాంటి విద్య సంస్థలను మూసి వేయాలని వాటి అనుమతులు రద్దు చేయాలి అని పెద బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని డిమాండ్ చేయడం జరిగింది.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పక్షాన విద్యార్థుల తరుపున నిరసన కార్యక్రమం లు చేపడుతం అని. కలెక్టర్ కార్యాలయాలు ముట్టడి చేస్తాం అని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు ఒగ్గు అరవింద్.రుద్రవేణి సుదీప్.కొడం వెంకటేష్. రాపెల్లి భాను .ఎస్ డి అసిమ్. నరేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కని సంజయ్ కుమార్



**శంకరపట్నం,జూన్ 13(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామానికి చెందిన జక్కని సంజయ్ కుమార్ ను నియమిస్తూ రాజ్యసభ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు, గురువారం హైదరాబాద్ లోని బీసీ భవన్ లో రాష్ట్ర స్థాయి కోర్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కని సంజయ్ కుమార్ నియమితులైనారు, గత 10 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలతో భాగసౌమ్యం అయి,బీసీ ఉద్యమాలు చేస్తున్న జక్కని సంజయ్ కుమార్ ను ఆర్ కృష్ణయ్య ప్రశంసించారు.ఇక ముందు కూడా బీసీల హక్కుల కోసం పోరాటాలను ముందుకు నడపాలని సూచించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ లకు ధన్యవాదములు తెలిపారు.ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ,బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిలపల్లి ఆంజనేయులు,వేముల రామకృష్ణా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద గోపాల్,కేంద్ర కార్యాలయ ఇంచార్జి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధిక కట్నం వేధింపులకు కేసు నమోదు..

**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**
అధిక కట్నం కావాలని అత్తింటి వారు వేధిస్తున్నారని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం భోగం నీలిమ జమ్మికుంట కు చెందిన భోగం నీలిమకు ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన భోగం సంతోష్ తో 2014 లో వివాహం జరిగింది.వారికి ఇద్దరు కూతుర్లు వున్నారు.వివాహ సమయంలో 5 తులాల బంగారం 1 లక్ష రూపాయల నగదు మరియు కరీంనగర్ చింతకుంట లోని ఇల్లు ఫిర్యాదు ర్యాలీ పేరున చేసినారు. వివాం జరిగిన సంవత్సరం వరకు బాగానే ఉన్నారు. తర్వాత అత్త విజయ, మామ రామస్వామి, ఆడ పడుచు లతలు భర్తకు లేనిపోని మాటలు చెప్పి మళ్ళీ అదనంగా 15 లక్షల రూపాయలు కట్నం కావాలని వేధించు చున్నారు. గత వారం రోజుల నుండి కొట్టుతూ తిట్టుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని భోగం నీలిమ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# గంభీరావుపేట గ్రామ సమస్యలపై
## కలెక్టరు కు వినతి పత్రం



**గంభీరావుపేట,జూన్ 13మన (వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి రాజన్న సిరిసిల్ల వెల్లి కలెక్టర్ కార్యాలయంలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సమస్యలపై గురువారం రోజున కలెక్టరు కు వినతి పత్రం సమర్పించి వారు మాట్లాడుతూ,గంభీరావుపేట మార్కెట్ యాడ్ ను విస్తరణ చేసి క్రమంలో ప్రభుత్వం మారడంతో రోడ్ల పైనే కూరగాయల అమ్ముకుంటున్నారు కావున దయచేసి తాత్కాలికంగా తడకల షెడ్డు కానీ రేకులతో కూడిన షెడ్డును నిర్మించాలని మరియు మార్చి ఏప్రిల్ నెలలో తై బజార్ గడుగు ముగిసిన గాని ఇప్పటివరకు తై బజార్ వేలం వేయలేదని ఇప్పటికైనా తై బజార్ వేలం వేయాలని మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాలోన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ అతిపెద్దదని మేజర్ గ్రామపంచాయతీకి ఇప్పటివరకు గత ఐదు సంవత్సరాల నుండి పర్మినెంట్ ఏ వన్ గ్రేట ఈవో లేడనీ వచ్చినా కానీ ఒక నెల రోజులు కూడా ఉండడం లేదని ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పర్మినెంట్ ఏ వన్ గ్రేడ్ ఈ ఓను తక్షణమే విధులలో చేరే విధంగా చేయాలని కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు కలెక్టరు గారిని ఫోన్లో మాట్లాడగా సమస్యలపై సానుకూలంగా స్పందిచాడని, సమస్యల వినతి పత్రం తన యొక్క సీసీ కి ఇవ్వాలని కలెక్టర్ చెప్పాడని రాచర్ల పార్థసారథి తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుక ప్రశాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన నూతన భావన నిర్మాణం పనులు..



**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలకు కేంద్రబిందువైన పాత వ్యవసాయ మార్కెట్ కార్యాలయ నూతన భవనం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. మార్కెట్ పాత భవన కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. గతంలో భావన%శీ% పైకప్పు పెచ్చులూడి పడడంతో కార్యాలయ సిబ్బందికి పార్టీలో ప్రమాదం తప్పింది. ప్రస్తుత ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ హెూదాలో 2022 లో ఆర్భాటంగా హడావుడిగా నూతన భవాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచిన తర్వాత పాత భావనం ఎదురుగా నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించారు.పనులను చేపట్టిన గుత్తేదారు స్లాబ్ లెవెల్ వరకు పూర్తి అర్ధాంతరంగా పనులను నిలిపివేశారు. భవన నిర్మాణం పనులు నిలిచిపోయి సుమారు సంవత్సరం అవుతుంది. నూతన భవనం పూర్తిగా పాద అనుభవనంలో విధులు నిర్వర్తించలేక సిబ్బంది నానా ఆస్తులు పడుతున్నారు. పాత భవనం ఎప్పుడ కోల్పోతుందోనని ప్రాణాలు నర చేతులు పెట్టుకొని విధులు నిర్వర్తిస్తున్నారు. ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకువచ్చే రైతులు



భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా మార్కెట్ లో కనీస సౌకర్యాలు లేక రైతులు నానా ఇబ్బందులూ పడుతున్నారు. ఆపరిశుభ్రతతో నెలకొన్న మూత్రశాలను మరుగుదొడ్లు దుర్గంధం వెదజల్లుతున్నాయి. నూతన భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, మార్కెట్ యార్డులో కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని రైతులు,ప్రజలు పలువురు నాయకులు అధికారులను కోరుతున్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఈనెల 15 ద్విచక్ర వాహనాల వేలం...



**జమ్మికుంట, జూన్13( మన వార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 15న ద్విచక్రవాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట ఎక్సైజ్ సిఐ మాధవి లత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ కరీంనగర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధీలో పట్టుకున్నటువంటి రెండు ద్విచక్ర వాహనాలు స్పెండర్ ప్లస్ అలాగే టివిఎస్ ఎక్సెల్ వాహనాలను వేలంపాటలో విక్రయించేందుకు నిర్ణయించుకోని ప్రకటన' ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఈనెల 15న జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో జరిగే వేలం పాటకు ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని తెలిపారు. వాహనాలను తీసుకోవాలని అనుకునేవారు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు.

# ధర తగ్గిన తెల్ల బంగారం



**జమ్మికుంట, జూన్ 13(మనవార్త ప్రతినిధి )**
జమ్మికుంట రోజురోజుకు పత్తి ధరలు స్వల్పంగా తగ్గుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్కు కాటన్ విడి పత్తి 241 క్వింటాళ్లు 18 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకొచ్చారు. గరిష్ట ధర రూ.7,250, మోడల్ ధర 7,100, కనిష్ట ధర 6,920 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్లో 13 క్వింటాళ్ల ఏడుగురు రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.6వేలు, కనిష్ట ధర 5,500 పలికిందని మార్కెట్ సెక్రటరీ గుగులోతు రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీరాములపల్లి లో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



**–నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ**
**కమలాపూర్ జూన్ 13(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
కమలాపూర్ మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ – ఇండియా (బీసీఐ ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్ మాట్లాడుతూ రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి వేసవి లోతు దుక్కులు చేసుకోవాలని దీనివలన కలుపు మొక్కల శిలీంద్ర బీజాలు కాయ తొలిచే పురుగు ప్యూప ఎండవేడి నేరుగా పడి నిర్వీర్యం అవుతాయని నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. పంట కాలం పూర్తయిన తర్వాత 30 రోజులు పూర్తయ్యాక భూసార పరీక్షలు చేయించుకోవాలని నేల సారం పెంచేందుకు చెరువుమట్టి చేనులో వేసుకోవాలని మరియు చేనులో పశువుల పెంట వేసుకోవాలని దీని ద్వారా నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెంపొందుతాయని తెలపడం జరిగింది. నేల సారాన్ని పెంచేందుకు నవధాన్య విత్తనాలు నేలలో చల్లుకోవాలని అవి పూత దశకు వచ్చిన తర్వాత నేలలో కలియ దున్నాలని తెలపడం జరిగింది తెగుళ్ల నివారణకి జీవ శిలింద్ర నాశకాలైన ట్రైకోడెర్మా లేదా సుడోమోనాస్ పశువుల పెంటలో కలిపి చల్లుకోవాలని నేలను వాలుకు అడ్డంగా దున్నలని ఫలితంగా నేల కోత నివారించవచ్చని మరియు రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలని విత్తన శుద్ధి చేసుకోవాలని అంతర పంటలు సాగు చేయాలనీ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు మరియు రైతు కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల రాస్తారోకో..




**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**
నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను సవరించాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు.ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్ ఎన్ ఎస్ వి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆర్ ఓ బీ వంతెన వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జద్ మొహమ్మద్ దర్నలో పాల్గొన్నారు. ఈ సజ్జు మాట్లాడుతూ 2016లో నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఎంబీబీఎస్ చదవడం కోరకై ఆరహత పరీక్షగా నీటిను నిర్వహించారు. అందులో ఎన్ టి ఏ అనే సంస్థ పరీక్షల ఫలితాల విడుదలలో అవకతవకలు చేస్తూ ఈనెల 14న విడుదల కావలసిన పరీక్ష ఫలితాలను 10 రోజుల ముందుగానే విడుదల చేయడానికి, స్కామ్ అని తేటతెల్లమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై దేశవ్యాప్తంగా ఎన్ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి భారీ స్థాయిలో పోరాటాలు చేస్తున్నా మని అన్నారు.విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకోని ఎంతో కష్టపడి చదువుకొన్న విద్యార్థులకు అన్యాయం జరిగిందని అన్నారు.గొప్పవారు అవుతారానే విద్యార్థుల తల్లిదండ్రుల కలలను, విద్యార్థుల బంగారు భవిష్యత్తును ఫలితాలు తారుమారు చేశారని అన్నారు.నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చాంద్ పాషా , ఫయాజ్ ,అనిల్, సురేష్ వేణు , శశి, సాయి,తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న వారిని
# పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్



**సిద్దిపేట,జూన్ 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ పట్టణం తూప్రాన్ రోడ్లో AP10W-0342 గలదానిలో నూనె మహేందర్ తండ్రి రామ్మూర్తి, నివాసం పెద్దరాజుపేట మండలం చేర్యాల అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా డీసీఎం లో రవాణా చేస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది గజ్వేల్ పోలీసులు కలసి పట్టుకున్నారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నామినేటెడ్ పదవుల కోసం నాయకుల ఆరాటం...

**–హైదరాబాద్ చుట్టూ ప్రదక్షిణలు హైదరాబాద్ లో మకం**
**మంచిర్యాల్ ,జూన్ 13 (మన వార్త ప్రతినిధి)**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న నేపథ్యంలో గత దశాబ్దానర కాలంగా పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో కంకరభద్రులతో పనిచేసినటువంటి కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడిన దృష్ట్యా నామినేటెడ్ పదవుల కోసం హైదరాబాద్ చోటు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాలకు చెందినటువంటి నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారందరూ ఎమ్మెల్యేల లకు వారి బయోడేటాలు అందజేసి తమకు నామినేటెడ్ పోస్టులు ఇప్పించాలని మొరపెట్టుకుంటున్నారు. అంతేకాకుండా గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మునిసికి బయోడేటా కూడా సమర్పిస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం కనిపించిన మంత్రులను ఇతరప్రజా ప్రతినిధులను కలిసి బ్రతిమలాడుతున్నారు. జిల్లాలోని బెల్లంపల్లి మంచిర్యాల చెన్నూరు నియోజకవర్గ సంబంధించి ప్రధానంగా కార్పొరేషన్ పదవులు ఆశిస్తున్న వారిలో మాజీ ప్రభుత్వ విప్పు నల్లాల ఓదెలు పి రఘునాథరెడ్డి మత్తమరి సూరిబాబు మూల రాజిరెడ్డి అబ్దుల్ అజిత్ సతుకు సుదర్శన్ బండి సదానందం చిలుముల శంకర్ దుర్గం నరేష్ సంగతి మురళి చీట్ల సత్యనారాయణ అక్కల రమేష ఖంపెల్లి సమ్మయ్య రావికంటి వెంకటేశం తదితరులు ఉన్నారు. ఇప్పటికే వీరిలో కొంతమంది హైదరాబాదులో తిష్ట వేసి గాంధీభవన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఎన్నికల పార్లమెంటు ఎన్నికల ముందు పలు కార్పొరేషన్ పేర్లు ప్రకటించింది. 30 పైగా ఖాళీగా ఉండడంతో ఆయన నియోజకవర్గాల నుండి పది నుంచి 15 మందిపైగా ఈ పోస్టులకు పోటీ పడడం విశేషం. ఈ పోస్టులు కూడా మరో వారం రోజుల్లో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నాను ఎలాగైనా ఈ పోస్టులను దక్కించుకోవాలని వారి వారి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై ఒత్తిడిని పెంచుతూ ఉన్నారు. ఎమ్మెల్యేల లా ఆశీస్సులు ఎవరికి ఉంటే వారికే పదులు దక్కుతాయని ప్రచారం కూడా నియోజకవర్గాలలో జోరుగా సాగుతుంది. గత దశాబ్ద కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు పోటీపడుతున్న ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే.

# ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయితే?



ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయితే వీసీ క్రియేషన్స్ బ్యానర్ పై కే.ఓ.రామరాజు నిర్మాతగా, సంజరురెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పద్మవ్యూహంలో చక్రధారి'. ప్రవీణ్‌రాజ్‌కుమార్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా సినిమా బాగా అలరిస్తుంది. ట్రైలర్ చాలా బాగుంది. ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పడే విధంగా ఉంది. సినిమా నిర్మించి విడుదల చేయడం అనేది ఓ సాహసం. ఆ విషయంలో చిత్ర నిర్మాత కే.ఓ.రామరాజు విజయం సాధించారు. ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించి, విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను. ట్రైలర్‌లో చూపించినట్లు ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయిన వ్యక్తి అదే ధ్యాసలో ఉంటూ వేదన పడుతుంటాడు. దాని నుంచి ఎలా బయటపడ్డాడు అనేదాన్ని.. ఎంతో ఆసక్తితో అన్ని హంగులు ఉండేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ లవ్ ఎంటర్‌టైనర్ మంచి విజయం సాధిస్తుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. ప్రవీణ్‌రాజ్‌కుమార్, శశికా టిక్కో, అషురెడ్డి, మధునందన్, భూపాల్ రాజ్, ధనరాజ్, రూప లక్ష్మి, మాస్టర్ రోహన్, మురళీధర్ గౌడ్, మహేష్ విట్టా, వాసు వన్స్ మోర్ తదితరులు నటిస్తున్నారు.

# రెండు వారాల ముందే దేవర?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది.రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. కాగా ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో ఓ ఆసక్తికరమైన న్యూస్ ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. అనుకున్న సమయానికంటే రెండు వారాల ముందుగానే 'దేవర' ప్రేక్షకుల్ని పలకరించబోతున్నాడని సమాచారం. సెప్టెంబర్ 27కు ఈ చిత్రాన్ని ప్రీపోన్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అదే తేదీకి పవన్‌కల్యాణ్ 'ఓజీ' విడుదల కావాల్సి ఉంది. అయితే షూటింగ్‌లో ఆలస్యం కారణంగా రిలీజ్‌ను వాయిదా వేశారు. ఇప్పుడు అదే తేదీకి 'దేవర' రానుందనే టాక్ వినిపిస్తున్నది. అయితే ఇవి కేవలం ఊహాగానాలు మాత్రమేనని, చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చినప్పుడే ఈ విషయంలో స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త.

# సూపర్-8లో భారత్..





టీ20 వరల్డ్‌కప్‌లో అర్ష్‌దీప్ భారత్ తరఫున అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు (4/9) నమోదుచేశాడు.గతంలో అశ్విన్ (4/11) పేరిట ఈ రికార్డు ఉండేది. పొట్టి ప్రపంచకప్‌లో భాగంగా న్యూయార్క్‌లో ఇప్పటిదాకా ఐదు మ్యాచ్‌లు జరుగగా ఇదే (111) అత్యుత్తమ ఛేదన. 'మినీ ఇండియా వర్సెస్ టీమ్ ఇండియా'గా అభిమానులు అభివర్ణించిన యూఎస్‌ఏ-భారత్ పోరులో రోహిత్ సేన 'కష్టపడి' గెలిచింది. ఆతిథ్య జట్టుకు 'పసికూన' ముద్ర ఇంకా చెరిగిపోకపోయినా, చేసింది. తక్కువ స్కోరే (110) అయినా యూఎస్‌ఏ బౌలర్లు రెచ్చిపోవడంతో 'మెన్ ఇన్ బ్లూ'కు విజయం అంత సులభంగా దక్కలేదు. పేస్‌కు అనుకూలిస్తూ బ్యాటర్లకు ఏమాత్రం సహకరించని నసావు పిచ్ (న్యూయార్క్)పై ప్రపంచ స్థాయి బ్యాటర్లు కోహ్లీ, రోహిత్ చేతులెత్తేయగా 'నయా 360' సూర్యకుమార్ యాదవ్ అర్ధశతకంతో ఆదుకున్నాడు. అతడికి అండగా శివమ్ దూబే పోరాటంతో భారత్ ఉత్కంఠ విజయాన్ని నమోదుచేసింది. తొలుత అర్ష్‌దీప్ సింగ్ తన బౌలింగ్‌తో అమెరికాను తక్కువ స్కోరుకే కట్టడి చేశాడు. 'లో స్కోరింగ్ థ్రిల్లర్'గా సాగిన ఈ మ్యాచ్‌లో నెగ్గడంతో భారత్ సూపర్ -8కు అర్హత సాధించింది. న్యూయార్క్: వరుసగా మూడు విజయాలతో టీ20 ప్రపంచకప్‌లో భారత్ సూపర్-8కు దూసుకెళ్లింది. యూఎస్‌ఏతో న్యూయార్క్‌లోని నసావు స్టేడియం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుపై 7 వికెట్ల తేడాతో నెగ్గింది. చేసింది తక్కువ స్కోరే అయినా అమెరికా పోరాడి ఓడింది. 111 పరుగులను ఛేదించేందుకు భారత్ 18.2 ఓవర్లు వేచి చూడాల్సి వచ్చింది. సూర్యకుమార్ యాదవ్ (49 బంతుల్లో 50 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), శివమ్ దూబె (35 బంతుల్లో 31 నాటౌట్, 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన యూఎస్‌ఏ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. నితీశ్ కుమార్ (23 బంతుల్లో 27, 2 ఫోర్లు, 1 సిక్స్), స్టీవెన్ టేలర్ (30 బంతుల్లో 24, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించారు. అర్ష్‌దీప్ సింగ్ (4/9) నిప్పులు చెరిగే బంతులతో అమెరికాను కోలుకోనీయలేదు. హార్దిక్ పాండ్యా (2/14) రాణించాడు. అర్ష్‌దీప్ సింగ్‌కే 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.

# యూనిక్ థ్రిల్లర్‌గా అలరిస్తుంది



యూనిక్ థ్రిల్లర్‌గా అలరిస్తుందిచాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్, ఆషు రెడ్డి ముఖ్యతారలుగా రూపొందిన చిత్రం 'యేవమ్'. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో నవదీప్, పవన్ గోపరాజు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ప్రకాష్ దంతులూరి మీడియాతో ముచ్చటించారు. వైజయంతీ మూవీస్‌లో చేసిన 'ఓంశాంతి' నా తొలి సినిమా. ఈ తర్వాత ఈ కథ, కాన్సెప్ట్ నచ్చి నవదీప్ ఈ సినిమాకు నిర్మాతగా మారారు. 'యేవమ్' అనేది సంస్కృత పదం, ఇతిహాసాలు, పురాణాలు చెప్పినప్పుడు ఇది ఇలా జరిగింది అని చెప్పడాన్ని 'యేవమ్' అంటారు. ఈ సినిమాలోని పాత్రలు రియల్ లైఫ్ పాత్రల్లా ఉంటాయి. నలుగురు విభిన్నమైన వ్యక్తుల కథ ఇది. వంశీ 'అన్వేషణ' లాంటి థ్రిల్లర్‌ను మనకు తెలిసిన పాత్రలతో చెబితే ఎలా ఉ ంటుంది అనేది ఈ సినిమా. అయితే ఇది పోలీసాఫీసర్ కథ అయినా చాలా ఎంటర్‌టైనింగ్ థ్రిల్లర్. పత్రి పాత్ర కూడా ఎంతో యూనిక్‌గా ఉంటుంది. సినిమా మొత్తం సీరియస్ మూడ్‌లో ఉండదు. ప్రతి సన్నివేశాన్ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. నేటి సమాజంలోని వ్యక్తులను చూసి రాసుకున్న పాత్రలే ఇవి. ప్రతి ఒక్కరికి జీవితంలో కొన్ని లక్ష్యాలుంటాయి. ఆ లక్ష్యాలను చేధించడానికి వాళ్లు పడే స్ట్రగుల్ ఈ కథ. ఈ చిత్రంలో ఓ అమ్మాయి తను అనుకున్న గోల్‌ను ఎలా చేరుకుంది? అనేది ఎంతో ఆస్తకికరంగా, ఎంటర్‌టైనింగ్‌గా వుంటుంది. సౌమ్య పాత్రలో చాందిని చౌదరి లీనమైపోయింది. ప్రతి సన్నివేశం బాగా చేసింది.

# షాకింగ్ నిర్ణయం తీసుకున్న విజయ్ దేవరకొండ!



విజయ్ దేవరకొండ ఈ పేరుకి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. యూత్ లో మాస్ ఫాలోయింగ్ ఉ ంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో విజయ్ దేవరకొండ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.అలాంటి పేరును మార్చుకునే సాహసం చేయబోతున్నారట రౌడీ హీరో. తల్లిదండ్రుల మాట ప్రకారం విజయ్ దేవరకొండ ఈ నిర్ణయం తీసుకున్నారట. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. విజయ్ డెసిషన్ వెనకున్న కారణం ఏంటో .. ఈ వార్తల్లో నిజం ఎంత ఉంది అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు విజయ్ దేవరకొండ. ఆ సినిమాలో తన బాడీ లాంగ్వేజ్, అగ్రెసివ్ నెస్ యూత్ ని బాగా ఎట్రాక్ట్ చేసింది. ఆ తర్వాత గీతగోవిందం, టాక్సీ వాలా చిత్రాలతో వరుసగా హ్యాట్రిక్ కొట్టాడు. దీంతో రౌడీ హీరోకి ఓ రేంజ్ లో ఫాలోయింగ్ పెరిగింది. అయితే కొన్నేళ్లుగా విజయ్ కి కాలం కలిసి రావడం లేదు. వరుస ఫ్లాపులతో సతమవుతున్నాడు. ఫ్యామిలీ స్టార్ తో హిట్ కొండదామనుకుంటే అది కూడా నిరాశపరిచింది. అందుకే విజయ్ దేవరకొండ ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అది కూడా ఇంట్లో వాళ్ల ఒత్తిడి వల్ల అట. విజయ్ ఎంత ప్రయత్నించినా హిట్ ట్రాక్ ఎక్కలేకపోతున్నాడు. అతని కెరీర్ గురించి ఆందోళన పడుతున్న పేరెంట్స్ విజయ్ జాతకం చూపించారట. ఈ క్రమంలో పేరులో మార్పులు చేసుకోవాలని వారు సూచించారట. అలాంటి వాటిపై నమ్మకం లేకపోయినా తన తల్లి కోసం పేరు మార్చుకోవడానికి ఒప్పుకున్నారట. అమ్మ అంటే విజయ్‌కి ఎంతో ప్రేమ అట.

# ఆస్పత్రి బెడ్‌పై టీమిండియా స్టార్ ఆల్ రౌండర్..



ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ లో టీమిండియా అదరగొడుతోంది. ఇప్పటికే ఐర్లాండ్, పాకిస్తాన్ లను మట్టికరిపించిన భారత జట్టు మరికాసేపట్లో ఆతిథ్య జట్టు అమెరికాతో తలపడనుంది. ఇవాళ్టి మ్యాచ్ గెలిస్తే.. టీమిండియా దాదాపు సూపర్ 8 కు చేరినట్టే.ఇదిలా ఉంటే టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ ఉన్నట్లుండి సడెన్ గా ఆస్పత్రి బెడ్ పై కనిపించాడు. దీంతో టీమిండియా అభిమానులు ఆందోళన చెందసాగారు. శార్దూల్ కు ఏమైందంటూ ఆరా తీశారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల శార్దూల్ ఠాకూర్ కాలికి ఇటీవల గాయమైంది. తాజాగా ఆ గాయానికి సర్జరీ చేయించుకున్నాడు. దీనికి సంబంధించిన వివరాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. ఆస్పత్రి బెడ్ పై కాలికి కట్టుతో ఉన్న ఫొటోను షేర్ చేస్తూ..'సర్జరీ సక్సెస్ అయ్యింది. త్వరలోనే గ్రౌండ్ లో కలుసుకుందాం. నాకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు' అని రాసుకొచ్చాడు. ప్రస్తుతం శార్దూల్ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. టీమిండియా ఆల్ రౌండర్ త్వరగా కోలుకోవాలని అభిమానులు, నెటిజన్లు ప్రార్థిస్తున్నారు. కాగా ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ కు ప్రాతినిథ్యం వహిస్తోన్న శార్దూల్ ఠాకూర్ ఈ సీజన్ లో పెద్దగా ఆకట్టుకోలేదు. కేవలం 9 మ్యాచ్ లు ఆడిన అతను 5 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. బ్యాటింగ్ లోనూ పరుగులు చేయలేకపోయాడు. దీంతో ప్రపంచకప్ జట్టులో స్థానం కోల్పోయాడు. అయితే గాయం కారణంగానే శార్దూల్ ఠాకూర్ ఐపీఎల్ సీజన్ లో పూర్తి మ్యాచ్ లు ఆడలేదని తెలుస్తోంది. ఇప్పుడు దీనికి సర్జరీ చేయించుకున్నానని, త్వరలోనే గ్రౌండ్ లోకి వస్తానంటున్నాడీ టీమిండియా ఆల్ రౌండర్.

# టీ20 ప్రపంచకప్ సూపర్ 8కు వెస్టిండీస్..




ఆతిథ్య వెస్టిండీస్ అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ.. టీ20 ప్రపంచకప్ 2024 సూపర్ 8కు దూసుకెళ్లింది.బ్రియాన్ లారా స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలుపుతో సూపర్ 8కు అర్హత సాధించింది. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులకే పరిమితమవ్వడంతో విండీస్ 13 రన్స్ తేడాతో గెలుపొందింది. వరుసగా రెండు ఓటములతో కివీస్ సూపర్ 8 అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇటీవలి ఐసీసీ టోర్నీల్లో న్యూజిలాండ్ అద్భుతంగా రాణిస్తోంది. అయితే టీ20 ప్రపంచకప్ 2024 మాత్రం కివీస్‌కు కలిసిరాలేదు. తొలి మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్ చేతిలో ఘోర పరాజయం చెందడం కివీస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నెట్ రన్‌రేట్‌లో భారీగా వెనకపడింది. ఇక కీలకమైన రెండో మ్యాచ్‌లోనూ వెస్టిండీస్ చేతిలో ఓటమిపాలైంది. దాంతో కివీస్ ఇంటికి వెళ్లడం ఖాయం అయింది. ప్రస్తుతం గ్రూప్-సీలో విండీస్ 3 మ్యాచ్‌ల్లో గెలిచి 6 పాయింట్లు (ం2.596 నెట్ రన్‌రేట్) ఖాతాలో వేసుకుని పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అఫ్గానిస్థాన్ రెండు మ్యాచ్‌ల్లో 4 పాయింట్లు (ం5.225 నెట్‌రన్‌రేట్) రెండో స్థానంలో ఉంది. కివీస్ (-2.425) చివరి మ్యాచ్‌ల్లో గెలిచినా అఫ్గాన్ రన్‌రేట్‌ను అధిగమించడం అసాధ్యం. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 రన్స్ చేసింది. షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ (68: 39 బంతుల్లో) హాఫ్ సెంచరీ చేశాడు. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 139 రన్స్ చేసి.. 13 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గ్లెన్ ఫిలిప్స్ (40), ఫిన్ అలెన్ (26), మిచెల్ సాంట్నర్ (21 నాటౌట్) పోరాడినా ఫలితం లేకుండా పోయింది. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ (4/19), మోతీ (3/25) రాణించారు.